క్లుప్తంగా

రైతుల అభివృద్ధికి కృషి



వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

కొయ్యలగూడెం : రైతుల అభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. శనివారం కొయ్యలగూడెంలో నూతనంగా నిర్మించిన నియోజకవర్గస్థాయి వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ భవనాన్ని ఆయన ఎంపీపీ గంజిమాల రామారావు, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మిలతో కలిసి ప్రారంభించారు. జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ భవనంలో రైతు సేవలకై ఏర్పాటు చేసిన అధునాతన సామాగ్రిని ఎమ్మెల్యే చేత ప్రారంభింప చేశారు. మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఉన్న స్థలాన్ని పశువుల సంత నిర్వహణకు వినియోగించేలా చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. వెటర్నరీ జెడి నెహ్రూ బాబు, స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబర్ గంజిమాల దేవి, వైస్ ఎంపీపీ మట్ట వనజాలక్ష్మి, సర్పంచులు ముప్పిడి విజయ్ కుమారి, పసుపులేటి రాంబాబు పాల్గొన్నారు.

యూసీసీ కోడ్‌కు వైఎస్సార్ సీపీ వ్యతిరేకం



ఎంపీ శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందిస్తున్న ముస్లిం నాయకులు

చింతలపూడి : యూసీసీ (యూనిఫాం సివిల్ కోడ్)కు తమ ప్రభుత్వం పూర్తి వ్యతిరేకమని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు తెలిపారు. స్థానిక షాదీఖానాలో శనివారం అంజుమన్ మహాఫిజుల్ ఇస్లాం కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీ శ్రీధర్‌బాబును శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. పార్లమెంట్‌లో యూసీసీకి వ్యతిరేకంగా ఓటు వేస్తామని చెప్పారు. ఖబరస్తాన్ గోడ నిర్మాణానికి ఎంపీ నిధులను కేటాయించడంపై ముస్లిం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా షాదీఖానాలో భోజన శాల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేయాలని ఎంపీ శ్రీధర్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవం



రైతు విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పిస్తున్న దృశ్యం

టి.నరసాపురం : వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా తోడ్పాటును అందించి వారి అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తోందని వైఎస్సార్ సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి మధు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో రాజుపోతేపల్లి అడ్డ రోడ్డు సహకార సంఘం పెట్రోల్ బంక్ వద్ద శనివారం రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్, రైతు విగ్రహాలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ వంటిపల్లి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బండి సుబ్బారావు, సర్పంచ్ గుండె వెంకటేశ్వరరావు, సహకార సంఘాల పర్సన్ కత్తి వెంకటేశ్వరరావు, సీఈవో వీరవెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతు సదస్సును విజయవంతం చేయాలి

కుక్కునూరు : రైతాంగ సమస్యలపై ఈనెల 30వ తేదీన విజయవాడ సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి, ఆంధ్రప్రదేశ్ సంయుక్త కిషన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి రైతాంగ కార్మిక సదస్సును విజయవంతం చేయాలని ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్కే గౌస్ కోరారు. మండలంలోని నెమలిపేట గ్రామంలో శనివారం నిర్వహించిన అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జంగారెడ్డిగూడెం డివిజన్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.

నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

జంగారెడ్డిగూడెం : వాహన చోదకులు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ఎం.ధనుంజయుడు హెచ్చరించారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో శనివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఉదయం 9 నుంచి 10 గంటల వరకు నిర్వహించిన ఈ డ్రైవ్‌లో సుమారు 70 మంది చోదకులను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. డీఎస్పీ మాట్లాడుతూ ఎక్కువగా యువత నియమాలు పాటించకుండా వాహనాలను నడుపుతున్నారని ఇదే తీరు కొనసాగిస్తే చర్యలు తప్పవన్నారు. సీఐ పి.రాజేష్, ట్రాఫిక్ ఎస్సై పి.రామకృష్ణ, ఏఎస్సై ఎం.గంగాధరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



చింతలపూడి : కాంతంపాలెంలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు, నేతలు



జంగారెడ్డిగూడెం : వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, నాయకులు



జంగారెడ్డిగూడెం రూరల్ : పుట్లగట్లగూడెంలో వైఎస్సార్‌కు నివాళులర్పించిన వామిశెట్టి హరిబాబు, పార్టీ నేతలు



కామవరపుకోట : రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజల హృదయాల్లో వైఎస్సార్ చిరస్మరణీయుడు

చింతలపూడి : ప్రజల హృదయాల్లో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడిగా నిలిచి ఉంటారని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. శనివారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. స్థానిక ఫైర్‌స్టేషన్ సెంటర్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా, వైఎస్సార్ సీపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకు ముందు పార్టీ కార్యాలయంలో వైఎస్ జయంతి నిర్వహించారు. కేక్ కట్‌చేసి కార్యకర్తలకు పంచారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు ఆతుకూరి సుబ్బారావు, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, సీహెచ్ జ్ఞానారెడ్డి, ఎస్ వరలక్ష్మి, బి.వెంకటలక్ష్మి, గంధం రామ్మోహన్‌రావు(చంటి), ఎం.ఇమ్మానియేలు, ఎం.దిలీప్, ఎస్ కాంతారావు, కాటూరి ఏలియ, యడ్ల మోహన్, తాండ్ర రామకృష్ణారావు, బి చెంచమరాజు, జంగా చెన్నకేశవరెడ్డి, జగ్గవరపు శ్రీహరిరెడ్డి, సొంటి ఖన్నా ,జైపాల్, జి సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు. కాంతంపాలెం గ్రామంలో ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ బాబు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, సర్పంచ్ ఆర్‌వీ రామారావు, ఎంపీపీ డా బి రాంబాబు నాయక్, జెడ్పీటీసీ ఎం .నీరజా సుధాకర్, జి రాజేష్‌నాయుడు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. యర్రంపల్లి గ్రామంలో వైఎస్ విగ్రహానికి ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో స్వీట్లు పంచిపెట్టారు. గోపిరెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు. మల్లాయగూడెం గ్రామంలో జెడ్పీటీసీ మొలుగుమాటి నీరజాసుధాకర్ వైఎస్ జయంతిని పురస్కరించుకుని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోతునూరులో వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు కె దినేష్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మి ప్రసన్న ఆధ్వర్యంలో వైఎస్ జయంతి నిర్వహించారు.

వాడవాడలా వైఎస్సార్ జయంతి

కామవరపుకోట : మండలంలో పలు గ్రామాల్లో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. రావికంపాడులో ఎంపీటీసీ కనుమూరు అంజిరెడ్డి, కోటగిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో, కొత్తూరులో కామవరపుకోట సర్పంచ్ కరిపోతు అనూష, ఉప సర్పంచ్ మేడూరి రంగబాబు, పెట్రోల్ బంక్ వద్ద సొసైటీ చైర్మన్ సాయన కనకరాజు, ఆడమిల్లిలో ఎంపీటీ సాయిబాబా, వేముల సాయి, తడికలపూడిలో సర్పంచ్ కొత్తపల్లి రజిని, కోలా విష్ణు ఆధ్వర్యంలో ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ కడిమి రమేష్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఆడమిల్లిలో అన్నదానం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, రాష్ట్ర ముత్రాజ్ సంఘ డైరెక్టర్ చిక్కుళ్ళ శ్రీను, ఎంపీటీసీలు బొల్లు వెంకట సత్యనారాయణ, తమ్మిశెట్టి గిరిజ, మేడంకి పద్మ, గంగుల కడియాలు, కొప్పర్తి లక్ష్మి, కో-ఆప్షన్ సభ్యులు ఎస్‌కే కరిముల్లా, నరసింహారావు, భీమేశ్వరరావు, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

టి.నరసాపురం : మండలంలో వాడవాడలా దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టి.నరసాపురంలో పార్టీ మండల కన్వీనర్ శ్రీనురాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బొర్రంపాలెంలో మాజీ సర్పంచ్ పెండ్యాల మల్లిబాబు, ఆయన కుమారుడు అభిషేక్‌బాబుల ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం పేదలకు, వృద్ధులకు దుప్పట్లు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. రాజుపోతేపల్లిలో వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు బొంతు అంజిబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. టి.నరసాపురంలో జరిగిన కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనురాజుతోపాటు ఎంపీపీ దారబోయిన లక్ష్మి, సర్పంచ్ మోదుగు సునంద, ఎంపీటీసీలు నార్లపాటి వెంకట్రావు, నులకాని నరసింహారావు, అర్జా బాలయ్య, పార్టీ మండల యూత్ అధ్యక్షులు కన్నం సర్వేశ్వరరావు, దేవరపల్లి సీతారామ ప్రసాద్, కటకం మల్లికార్జునరావు, బొర్రంపాలెంలో జరిగిన కార్యక్రమంలో వైస్ సర్పంచ్ కొనకళ్ల సత్తిబాబు, కొనకళ్ల సర్వేశ్వరరావు, చిల్లర ప్రకాశరావు, గుండె పాండురంగ, బత్తుల రమేష్, కర్రె జక్రయ్య, నల్లమిల్లి శ్రీన తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం రూరల్ : మండలంలో వాడవాడలా స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీనివాసపురంలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, సర్పంచ్ పోల్నాటి శ్రీనివాసరావు, ఎంపీటీసీ జుజ్జువరపు తాతారావు తదితరులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళలు వైఎస్సార్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. పుట్లగట్లగూడెంలో వైఎస్సార్ విగ్రహానికి పార్టీ మండల అధ్యక్షులు వామిశెట్టి హరిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నాయకులు బడే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. వేగవరంలో నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు నులకాని వెంకట సూర్యచంద్రరావు, సొసైటీ చైర్మన్ రాఘవరాజు ఆదివిష్ణు, ఎంపీటీసీ పోతన శ్రీనివాసరావు, సచివాలయాల కన్వీనర్లు చిట్యాల సూర్యచంద్రరావు, జెట్టి దుర్గమ్మ పాల్గొన్నారు. టెక్కినవారిగూడెం వైఎస్సార్ విగ్రహానికి సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారధి, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చల్లవారిగూడెం ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షులు బద్దే ప్రేమ్‌కుమార్ వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. కాలనీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. తాడువాయి పీహెచ్‌సీలో రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కాలనీ అధ్యక్షులు గిల్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతు రాజు కావాలని ఆకాంక్షించిన మహనీయుడు

కుక్కునూరు : దేశానికి వెన్నుముకైన రైతును రాజుగా చూడాలని ఆకాంక్షించిన మహనీయుడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు పేర్కొన్నారు. మండలంలోని కుక్కునూరు ప్రధాన సెంటర్‌లో, రామాలయం వద్ద, పెద్దరావిగూడెం, దాచారం గ్రామాలలో మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతన్నకు ఏకకాలంలో రుణమాఫీచేసి, కరెంట్ బిల్లులను రద్దు చేసి ఎంతో మంది రైతుల ప్రాణాలను నిలబెట్టిన ఘనత వైఎస్సార్‌కు దక్కుతుందన్నారు. అంతటి మహనీయుడి పుట్టిన రోజున రైతుదినోత్సవం జరుపుకోవడం హర్షణీయం అన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుచ్చర్లపాటి నరసింహరాజు, రావు వినోద్, మాదిరాజు వెంకన్నబాబు, కుచ్చర్లపాటి కృష్ణంరాజు, చిన్న నరసింహరాజు, కొఠారు చలపతి, రాయి సత్యనారాయణ, రాయి రవి, పోలగాని వెంకట్రావు, అచంట మాధవరావు, ఎల్లంకి లక్ష్మణ్ రావు, పెద్దిపల్లి రామయ్య, కోమళ్ల రాంబాబు, మల్లెల చంటనాయుడు, సూర్ల రాము, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో వైఎస్సార్ పేరు

జంగారెడ్డిగూడెం : దేశ చరిత్రలో వైఎస్సార్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడదగినదని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి పేర్కొన్నారు. శనివారం దివంగత నేత వైఎస్సార్ జయంతి సందర్భంగా స్థానిక గంగానమ్మ గుడి సెంటర్‌లో వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి అంజి, జెడ్పీటీసీ, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు పోల్నాటి బాబ్జి, ఐసీడీఎస్ చైర్‌పర్సన్ వందనపు సాయిబాల పద్మ, ఉభయగోదావరి జిల్లాల బూత్‌కమిటీ కో-ఆర్డినేటర్ బీవీఆర్ చౌదరి, ఏఎంసీ వైస్ చైర్మన్ తాతకుంట్ల రవికుమార్, మేడవరపు విద్యాసాగర్, పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు పీపీఎన్ చంద్రరావు, పార్టీ జిల్లా యూత్ కమిటీ అధ్యక్షులు పడమటి గిరిబాబు గౌడ్, షేక్ అక్బర్, కౌన్సిలర్‌లు కాసర తులసీ రెడ్డి, మానవత మూర్తి, నేకూరి కిషోర్, ఉగ్గం దుర్గాప్రసాద్, తడికమళ్ల మురళి, దిర్సిపాం ధనలక్ష్మి, కనుమూరి లావణ్య, తాతకుంట్ల నాగలక్ష్మి, చిటికెల అచ్యుతరామయ్య, లోకారపు వెంకటేశ్వరరావు, బొంతు మాధవ, సొసైటీ అధ్యక్షులు వందనపు వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని లక్ష్మీనారాయణ థియేటర్ వద్ద, మదర్‌థెరిస్సా సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, పోస్టాఫీసు వద్ద, ఎస్సీ పేట సీఎస్ఐ స్కూల్ వద్ద, పాత బస్టాండ్ వద్ద, ఇందిరా నగర్ కాలనీ వద్ద వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కటింగ్ చేసి అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

పోలవరం రూరల్ : దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు పోలవరం మండలంలో ఘనంగా నిర్వహించారు. పోలవరం కొత్తపట్టిసీమ, గూటాల తదితర గ్రామాల్లో రాజశేఖరరెడ్డి విగ్రహాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, జెడ్పీటీసీ కలుం హేమకుమారి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షులు బుగ్గా మురళీకృష్ణ, సొసైటీ అధ్యక్షులు బండారు అప్పారావు, ఎంటీపీసీ కాశీ ధనలక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ దాకే మంగాయమ్మ, మైగాపుల దుర్గాప్రసాద్, కొత్త పట్టిసీమ సొసైటీ అధ్యక్షులు అడ్డగర్ల సాయిబాబ, బాలకుర్తి రామారావు, రంబ శ్రీనివాస్, గూటాల సొసైటీ అధ్యక్షులు సుంకర అంజిబాబు, ఎంపీటీసీ దెగపాటి హరిరామకృష్ణ, జల్లేపల్లి శివరామకృష్ణ, పి.శ్రీను, కరిబండి సుబ్బారావు పాల్గొన్నారు.

రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత



ద్వారకాతిరుమల : వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు తదితరులు

ద్వారకాతిరుమల: దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. ద్వారకాతిరుమలలో వైఎస్సార్ జయంతి వేడుకలను వైఎస్సార్ సీపీ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే తలారి పాల్గొని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్‌చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగుకు ఉచిత విద్యుత్ ఇచ్చి రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానాయకుడు వైఎస్సార్ అని, సంక్షేమ పథకాలతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసి సకల జన బాంధవుడిగా నిలిచారన్నారు. ఆ మహానేత మార్గంలోనే ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి చెలికాని రాజబాబు, ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉక్కుర్తి వెంకట్రావు, అంబటి గాంధి, చిలుకూరి చంద్రం, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, సచివాలయాల మండల కన్వీనర్ భోగరాజు సాయికృష్ణ, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గారపాటి రమప్రభ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మట్టా లక్ష్మి, జెడ్పీటీసీ చిగురుపల్లి శామ్యూల్, పార్టీ మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు, సర్పంచ్ కుంటం స్వర్ణలత, బొండాడ వెంకన్నబాబు తదితరులున్నారు.

మహానేతకు భారతరత్న పురస్కారం ప్రకటించాలి



కొయ్యలగూడెం : వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు, పార్టీ శ్రేణులు

కొయ్యలగూడెం : మహానేత స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డికి భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డు ప్రకటించాలని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. కొయ్యలగూడెంలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో దేశానికే దిక్సూచిగా నిలిచి ఉచిత విద్యుత్, 108, డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీ రుణాలు, ఆరోగ్యశ్రీ పథకాల అమలుతో వైఎస్సార్ మనందరిలో చిరస్మరణీయులుగా మిగిలారన్నారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతన తాతారావు, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, గంజిమాల రామారావు, పార్టీ మండల కన్వీనర్ గొడ్డటి నాగేశ్వరరావు, సచివాలయాల మండల కోర్డినేటర్ నూకల రాము, టౌన్ కన్వీనర్ సంకు కొండ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేయాలి



లింగపాలెం : వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ, ఎంపీ శ్రీధర్

లింగపాలెం : మహనేత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయసాధనకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ పేర్కొన్నారు. లింగపాలెం మండలంలో గ్రామ గ్రామాన వైఎస్సార్ జయంతి వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగపాలెంలో మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొఠారి మోహన్ ఆధ్వర్యంలో ఎంపీ శ్రీధర్, జిల్లా పరిషత్ చైర్మన్ ఘంటా పద్మశ్రీ వైఎస్సార్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ బోర్డు వైస్ చైర్మన్ దయాల నవీన్ బాబు, చింతలపూడి, లింగపాలెం జెడ్పీటీసీలు నీరజ, వడ్లాని హరినాథ్‌రాజు, చింతలపూడి ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు జానకిరెడ్డి, రాష్ట్ర లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, మాజీ ఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్, ములగలంపాడు సర్పంచ్ ఇనుగంటి రాజేష్, రంగాపురం సొసైటీ చైర్మన్ రెడ్డిన శ్రీను, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ధర్మాజీగూడెంలో వైస్ ఎంపీపీ మట్టా సురేష్ బాబు ఆధ్వర్యంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మండలపు సాయిబాబు, మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత ముసునూరి వెంకటేశ్వరావు తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముడిచర్లలో రావి కొండయ్య, ఎం లోకనాథ్‌రెడ్డి తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మన్యంలో ఘనంగా వైఎస్సార్ జయంతి

బుట్టాయగూడెం : ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. బుట్టాయగూడెంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పాల్గొన్నారు. అరుంధతీ నగర్ సమీపంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచారు. కృష్ణాపురంలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, పార్టీ సీనియర్ నాయకులు ఆరేటి సత్యనారాయణ, కరాటం కృష్ణస్వరూప్, జెడ్పీటీసీ మొడియ రామతులసి, ఎంపీపీ కారం శాంతి, వైస్ ఎంపీపీలు కుక్కల వరలక్ష్మి, గగ్గులోతు మోహన్‌రావు, సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ పాల్గొన్నారు.



టి.నరసాపురం : వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



పోలవరం : వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీపీ వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు బుగ్గా మురళీకృష్ణ, నేతలు



కుక్కునూరు : వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్‌చేసిన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



బుట్టాయగూడెం : వైఎస్ రాజశేఖరరెడ్డికి నివాళులర్పిస్తున్న పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, పార్టీ నాయకులు

ట్రాక్టర్ బోల్తా

కుక్కునూరు : కుక్కునూరులో ఓ పెట్రోల్ బంక్ వద్ద శనివారం ట్రాక్టర్ బోల్తా పడింది. కుక్కునూరు నుంచి ఆయిల్‌పామ్ గెలల లోడుతో అశ్వారావుపేటకు వెళ్తున్న ట్రాక్టర్ కుక్కునూరు పెట్రోల్ బంక్ వచ్చేసరికి బోల్తా పడింది. గుంతలో వర్షం నీరు నిలిచిపోవడంతో డ్రైవర్ గుంత లోతు గమనించకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ఎటువంటి గాయాలు కాకుండా ఈ ప్రమాదం నుంచి బయటపడ్డాడు.

కారును ఢీకొన్న బస్సు

జంగారెడ్డిగూడెం రూరల్ : మండలంలోని గురవాయిగూడెంలో కారును ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటన శనివారం చోటుచేసుకుంది. బస్సు ఢీకొన్న సమయంలో కారు అదుపు తప్పి రహదారి పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొంది. ఈ కారులో గురవాయిగూడెం సర్పంచ్ గుబ్బల సత్యవేణి ఉన్నారు. అదృష్టవశాత్తు ఆమెకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కారు ముందు, వెనుక భాగం నజ్జయింది. లక్కవరం ఎస్సై దుర్గా మహేశ్వరరావు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా జగన్ పాలన



ఆర్డీవో కార్యాలయం వద్ద సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న ఎలీజా

జంగారెడ్డిగూడెం : రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు రెండు కళ్లులా భావించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చింతలపూడి ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా పేర్కొన్నారు. శనివారం దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా పట్టణంలో రూ. 2.11 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. అలాగే మున్సిపల్ కార్యాలయానికి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మున్సిపల్ కార్యాలయంగా నామకరణం చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ చేసిన ప్రజాసేవ మరువలేనిదన్నారు. ఆయన పాలనలో అందించిన 104, 108, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రజల స్థితిగతుల మార్చే పథకాలుగా నిలిచాయన్నారు.

చర్చకు సిద్ధం

జంగారెడ్డిగూడెం పట్టణంలో అభివృద్ధి జరగలేదని ప్రతిపక్షాలు చేస్తున్న వ్యాఖ్యలపై ఎమ్మెల్యే ఎలీజా ఛాలెంజ్ విసిరారు. పట్టణ అభివృద్ధిలో తమ పాలనలో ఎంత అభివృద్ధి జరిగిందో చర్చించేందుకు సిద్ధమన్నారు. అనంతరం ముందస్తు ఎన్నికలపై మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడానికి తమకు ఇంకా సమయం ఉందన్నారు. ఆ సమయం పూర్తయ్యే వరకు ముందస్తు ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే ఎలీజా స్పష్టం చేశారు. పట్టణంలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు ఎమ్మెల్యే చేతుల మీదుగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, వైస్‌చైర్మన్‌లు కంచర్ల వాసవీరత్నం, ముప్పిడి అంజి, పార్టీ పట్టణాధ్యక్షులు పీపీఎన్ చంద్రరావు, జిల్లా యూత్ అధ్యక్షులు గిరిబాబు గౌడ్, కౌన్సిలర్‌లు, కమిషనర్ పి.భవానీ ప్రసాద్, ఏఈ సంధ్య, నాయకులు బత్తిన చిన్న, గూడపాటి రాధాకృష్ణ, చిప్పాడ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

జంగారెడ్డిగూడెం : మండలంలోని తాడువాయి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. హెచ్‌సీ శ్రీనివాస రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జొన్నవారిగూడెం గ్రామానికి చెందిన జె.రవీంద్ర మోటార్‌సైకిల్‌పై వెళుతుండగా, తాడువాయి పెట్రోల్‌బంక్ వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో రవీంద్ర గాయపడగా అతన్ని జంగారెడ్డిగూడెంలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు హెచ్‌సీ తెలిపారు.